ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న గణపతికాలనీ వాసులు

పాటు కాలువను పరిరక్షించాలి

కొత్తూరు, జూన్ 24: పాటు కాలువను పరిరక్షించి తమ సమస్యను పరిష్కరించాలని కొత్తూరు గణపతి కాలనీ వాసులు విజ్ఞప్తి చేస్తూ ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డికి సోమవారం వినతిపత్రం అందజేశారు. కొత్తూరు గ్రామ పంచాయతీగా ఉన్న సమయంలో సర్వే నంబర్ 19, 20లలో డీటీసీపీ అప్రూవ్డ్ లే అవుట్ ఏర్పాటు చేశారు. పాటు కాలువ కబ్జాకు గురికావడంతో ప్రతి వర్షాకాలంలో నీళ్లన్నీ గణపతి కాలనీని ముంచివేస్తున్నాయని వాపోయారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో శివచారి, రవి, జంగల్ రంజిత్, సాగర్, అనిల్, రాఘవేందర్‌యాదవ్, కాలనీవాసులు ఉన్నారు.

రైతులకు సమస్యలు రానివ్వొద్దు

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్‌టౌన్, జూన్ 24: రైతులకు ఎలాంటి సమస్యలు రానివ్వొద్దని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెవెన్యూ అధికారులకు సూచించారు. షాద్‌నగర్ ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో వెంకటమాధవరావు ఆధ్వర్యంలో సోమవారం రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. రైతులు పొలాలకు ఉపయోగిస్తున్న బాటలను కొనసాగించే యూస్‌మెంట్ రైట్ కొనసాగించాలని, రైతుల పొలాల సర్వేలను త్వరితంగా పూర్తి చేయాలన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలంగా వ్యవహరించకూడదని, సర్వేయర్లు రైతులకు అందుబాటులో ఉంటూ భూమి కొలతలు త్వరగా పూర్తి చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అదే విధంగా రేషన్ దుకాణాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

అండర్‌పాస్ సమస్యను వెంటనే పరిష్కరించాలి

కొత్తూరు : కొత్తూరు అండర్‌పాస్ నిండా నీళ్లు నిండటంపై ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఎన్‌ఎస్‌ఏఐ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కురిసిన చిన్నపాటి వర్షానికే అండర్ పాస్ జలమయయింది. దీంతో ఎమ్మెల్యే ఆది, సోమ వారాలు వెనువెంటనే అండర్‌పాస్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను సాధ్యమైనంత త్వరలో పరిష్కరించాలని సూచించారు. అండర్‌పాస్ సమస్యకు సరైన పరిష్కారం చూపకుండానే హైవేలను కొత్తూరు వై జంక్షన్, పెంజర్ల రోడ్డు వద్ద మూసివేయడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. రాకపోకలు బందు చేయడం వల్ల ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. వ్యాపారాలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మరోసారి సమస్య పునరావృతం కాకుండా చూడాలని హెచ్చరించారు. ఆయన వెంట ఎన్‌హెచ్‌ఏఐ ఏఈ భానుశర్మ, ప్రాజెక్టు మేనేజర్ ఇబ్రహీం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, సీఐ నరసింహారావు, మాజీ సర్పంచ్ సుదర్శన్‌గౌడ్, నాయకులు వీరమోని దేవేందర్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలి

ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరు, జూన్ 24: మున్సిపాలిటీలో ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ అన్నారు. కొత్తూరు మున్సిపాలిటీ సాధారణ సమావేశాన్ని సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. శుభ్రత, తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. అలాగే మున్సిపాలిటీలో పని చేస్తున్న ముగ్గురు జూనియర్ అసిస్టెంట్లకు సీనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్‌పై వెళ్తున్న సందర్భంగా కౌన్సిల్ తరుపున సన్మానించారు. కార్యక్రమంలో కమిషన్ బాలాజీ, వైస్ చైర్మన్ రవీందర్, కౌన్సిలర్లు శ్రీనివాసులు, సోమ్లానాయక్, నర్సింహాగౌడ్, ప్రసన్నలత, హేమ, కళమ్మ, కరుణశ్రీ, ఏఈ రాయుడు, టీపీవో శ్రీనివాసులు, టీ ఉషారాణి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిబట్ల అభివృద్ధికి కృషి

ఆదిబట్ల, జూన్ 24 : ఆదిబట్ల మున్సిపాలిటీ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు మంగల్‌పల్లి పటేల్‌గూడ గ్రామంలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధిని దశలవారీగా అభివృద్ధి పథంలో నిలిపేందుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు మౌనిక, మాజీ జడ్పీటీసీ ఐలయ్య, కో ఆప్షన్ సభ్యుడు పల్లె గోపాల్‌గౌడ్, డీఈ వెంకన్న, ఏఈ వీరాంజనేయులు, విద్యుత్ ఏఈ జయన్న నాయకులు భవానీ దేవదాస్, తులసీగారి నర్సింహా, దానయ్య, అశోక్, రమేశ్ పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు ఘన స్వాగతం



డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఆమనగల్లు, జూన్ 24: శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ఆమనగల్లు మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్కను కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువలతో ఘనంగా సత్కరించారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు జగన్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఖలీల్, యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కృష్ణానాయక్, ఖాదర్, ధనంజయ్య, ప్రసాద్, నేనావత్ విజయ్, అలీం, సురేశ్, పెద్ద మైసయ్య, సురేశ్, ఫీరోజ్, ధోని, నాజర్, వెంకటేశ్, కరీం, జలాల్, కృష్ణ, శేఖర్, మహేశ్, రామకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి



ఇబ్రహీంపట్నం ఎమ్మార్వో సునీతారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక నాయకులు

ఇబ్రహీంపట్నంరూరల్, జూన్ 24 : రంగారెడ్డి జిల్లాలో క్యాడర్ స్ట్రెంత్ కంటే ఎక్కువ జిల్లాకు వచ్చిన ఉపాధ్యాయులను వెనక్కి పంపి ప్రస్తుత ప్రమోషన్, బదిలీల్లో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని కోరుతూ సోమవారం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం తహసీల్దార్ సునీతారెడ్డికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎస్టీయూ, పీఆర్‌టీయూ, యూటీఎఫ్, బీటీఎఫ్ సంఘాల ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష, కార్యదర్శులు తాళ్లగూడెం మహేశ్, తిరుమలేశ్, కిరణ్, దామోదర్, రామకృష్ణ, రాజు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యాచారం: జిల్లాలో క్యాడర్ స్ట్రెంత్‌కు మించి ఇచ్చిన ఉపాధ్యాయ పోస్టులను సరిచేసి, అన్ని జిల్లాల మాదిరిగా పదోన్నతులు, బదిలీలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని గున్‌గల్, మాల్, కుర్మిద్ద, బొల్లిగుట్టతండా, ధర్మన్నగూడ, నల్లవెల్లి, మేడిపల్లి, నందివనపర్తి, నానక్‌నగర్, మొగుళ్లవంపు, మంఛన్‌గౌరెల్లి ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు యూఎస్‌ఏస్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు అంజయ్య, ప్రధానకార్యదర్శి నర్సింహా మాట్లాడుతూ.. బదిలీలు, పదోన్నతుల విషయంలో జిల్లా ఉపాధ్యాయులకు అన్యాయం జరుగకుండా చూడాలన్నారు. లేదంటే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మంచాల : స్థానిక ఉపాధ్యాయులకు పదోన్నతుల్లో తీవ్ర నష్టం జరిగిందని, స్థానికులకు పదోన్నతులు కల్పించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సోమవారం మంచాల తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతి పత్రాన్ని జూనియర్ అసిస్టెంట్ నాగరాజుకు అందజేశారు. వారి వెంట ఉపాధ్యాయ సంఘాల నాయకులు రాజిరెడ్డి, రమేశ్, రాములు, సీతారాం, బాలూనాయక్, జహీర్, గఫర్, శ్రీనివాస్, రాజమల్లేశ్, బాల్‌రాజ్, వెంకటేశ్ పాల్గొన్నారు.

వెంటనే బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టాలి

ఆమనగల్లు : జిల్లాలో వెంటనే ఉపాధ్యాయ బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టాలని సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయినులు సుశీల, ప్రేమకుమారి పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో..

చేవెళ్ల టౌన్ : జిల్లాకు ప్రమోషన్లు, బదిలీలపై వచ్చిన ఉపాధ్యాయులను వెంటనే వారి వారి జిల్లాలకు బదిలీలు చేసి, పదోన్నతులు ప్రస్తుత షెడ్యూల్‌లో చేపట్టాలని సోమవారం చేవెళ్ల మండలం కేంద్రంలో ఉపాధ్యాయులందరూ కలిసి తహసీల్దార్ కృష్ణయ్యకు వినతి పత్రం అందజేశారు. వీరి వెంట రంగారెడ్డి జిల్లా ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక స్టీరింగ్ కమిటీ సభ్యులు ఉన్నారు.

పలు పాఠశాలల్లో నిరసనలు వ్యక్తం చేసిన ఉపాధ్యాయులు

ప్రమోషన్లు, బదిలీలు చేపట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసిన ఉపాధ్యాయ సంఘాల నేతలు

అబ్దుల్లాపూర్‌మెట్ : స్థానిక ఉపాధ్యాయులకే జిల్లాలో ప్రమోషన్లు కల్పించాలని కోరుతూ మజీద్‌పూర్ గ్రామంలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు సోమవారం నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్థానికులకే అవకాశం కల్పించాలి

షాబాద్ : ప్రమోషన్, బదిలీలో రంగారెడ్డిజిల్లాకు చెందిన స్థానిక ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని పీఆర్‌టీయూ టీఎస్ షాబాద్ మండల అధ్యక్షుడు కడ్మూరి సుదర్శన్ అన్నారు. సోమవారం షాబాద్ మండలంలోని హైతాబాద్, తాళ్లపల్లి, షాబాద్ తదితర ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రమోషన్, బదిలీలో ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కృష్ణ, హెచ్‌ఎం గోవింద్, ఉపాధ్యాయులు ఎల్. నర్సింహులు, ఆంజనేయులు, రియాజ్ పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : మండల పరిధిలోని అంతారం జడ్పీహెచ్ఎస్‌లో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామారావు, ఉపాధ్యాయులు పరిగి మల్లేశ్‌కుమార్, హతిరామ్, మాణిక్యరావు, నర్సింహులు, హని, ఉష, రేష్మా, సరిత, జ్యోతి పాల్గొన్నారు.

వ్యవసాయంపై రైతులకు అవగాహన

ఆమనగల్లు, జూన్ 24 : మండల పరిధిలోని రాంనూంతల గ్రామంలో సోమవారం ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ వరి ప్రధాన శాస్త్రవేత్త సీహెచ్ దామోదర్‌రాజు, మృత్తిక శాస్త్రవేత్త పవన్ చంద్రారెడ్డి వరి పంట వేసిన రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంనూంతల గ్రామాన్ని వరి ప్రధాన శాస్త్రవేత్త సీహెచ్ దామోదర్‌రాజు దత్తత గ్రామంగా ప్రకటిస్తూ దీనిలో భాగంగా మూడు సంవత్సరాల కాలం పాటు రైతులకు వ్యవసాయ పరమైన సూచనలు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం రైతులకు విత్తనాల ఎంపిక నుంచి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మట్టి నమూనా సేకరణ, భూసార పరీక్ష వలన లాభాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఆదిలక్ష్మి, మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి, విస్తరణ అధికారులు శివతేజ, మీనాక్షి, రైతులు సత్తయ్య, నర్సింహ, యాదయ్య పాల్గొన్నారు.

అనుమతులేని పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

యాచారం, జూన్24: ప్రభుత్వ అనుమతులు లేకుండా మండల కేంద్రంలో నూతనంగా ప్రారంభించిన శ్రీచైతన్య పాఠశాల యాజమాన్యంపై వెంటనే విద్యాశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు మస్కు చరణ్ డిమాండ్ చేశారు. సోమవారం పాఠశాల భవనం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. పాఠశాల యాజమాన్యానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు, విద్యాశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. పాఠశాలకు అనుమతి లేదంటూ తమ పిల్లలను యాచారం శ్రీచైతన్య పాఠశాలలో చేర్పించొద్దని అధికారులు నోటీస్ అతికించారు. పాఠశాలను ఇక్కడి నుంచి ఖాళీ చేయిస్తామని అధికారులు హామీ ఇవ్వడంతో నాయకులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ..ప్రభుత్వ అనుమతులు లేకుండానే సుమారు 300ల మంది విద్యార్థులను చేర్పించుకొని పాఠశాల కొనసాగించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎలాంటి అనుమతులు లేని అద్దె భవనంలో పాఠశాలను ప్రారంభించడం సరైంది కాదన్నారు. భవనంలో కనీస వసతులు లేకుండా ఉండటం చట్టానికి వ్యతిరేకమన్నారు. భవనానికి, పాఠశాల నిర్వహణకు అనుమతులు వచ్చే వరకు పాఠశాల కొనసాగించేదిలేదన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు విప్లవకుమార్, వంశీ, తరంగ్, లిఖిత్‌కుమార్, రాకేశ్, శివ, నిఖిల్ ఉన్నారు.

పాఠశాల భవనం ఎదుట ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

చిన్నారులకు అర్థమయ్యేలా బోధించాలి

షాద్‌నగర్‌టౌన్, జూన్ 24: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని సీడీపీవో నాగమణి అన్నారు. షాద్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం అంగన్‌వాడీ ఉపాధ్యాయులకు నూతన విద్యా పాఠ్య ప్రణాళికపై శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు విద్యను అర్థమయ్యే విధంగా చెప్పాలన్నారు. నూతన విద్యా పాఠ్య ప్రణాళిక 2024 ప్రియదర్శిని(సిలబస్ బుక్) పూర్వ ప్రాథమిక విద్యా దీపికను 3నుంచి 6సంవత్సరాల చిన్నారులకు అర్థమయ్యే విధంగా రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మేధా హై స్కూల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి

పాఠశాల ఎదుట ధర్నా చేసిన ఏబీవీపీ నాయకులు

స్కూల్ ఎదుట ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులు

షాద్‌నగర్, జూన్ 24: షాద్‌నగర్ మున్సిపాలిటీలోని మేధా హై స్కూల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. పాఠశాల యజమాన్యం నిర్లక్ష్యంతో పాఠశాల ఆవరణలో విద్యార్థి అర్మాన్ విద్యుత్‌షాక్‌కు గురికావడం జరిగిందన్నారు. వెంటనే పాఠశాల యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని సోమవారం పాఠశాల ఎదుట విద్యార్థి తల్లిదండ్రులతో కలిసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుదాఘాతంలో గాయపడిన విద్యార్థి అర్మాన్ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. చికిత్స పొందుతున్న విద్యార్థిని పట్టించుకోకుండా విద్యార్థి స్కూల్ నుంచి పారిపోయే ప్రయత్నంలో విద్యుదాఘాతంలో గాయపడ్డాడని సమాధానం చెప్పడం సరికాదన్నారు. విద్యార్థికి పూర్తిగా చికిత్స చేయించాలని, ఖర్చు మొత్తం భరించాలని డిమాండ్ చేశారు. మేధా హై స్కూల్‌పై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పాఠశాల గుర్తింపును రద్దు చేయాలన్నారు. ధర్నా చేస్తున్న ఏబీవీపీ నాయకులను షాద్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సూర్యప్రకాశ్, మహేశ్, మణికంఠ, ప్రదీప్, అభిల్, శ్రీకాంత్, నవీన్, భాను, వంశీ, రాకేశ్, సురేశ్, శివ, మహేందర్, శివ, సురేశ్, చందు, పవన్, తిరుపతి, చరణ్ పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి

షాబాద్, జూన్ 24: షాద్‌నగర్ నుంచి మాచన్‌పల్లి మీదుగా చేవెళ్లకు బస్సు సౌకర్యం కల్పించాలని మాచన్‌పల్లి గ్రామస్తులు, యువకులు సోమవారం షాద్‌నగర్‌లో ఆర్టీసీ డిపో రీజినల్ మేనేజర్ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ గ్రామం నుంచి నిత్యం విద్యార్థులు, ప్రజలు, రైతులు ఆయా పనులపై చేవెళ్లకు వెళ్తుంటారని, వీరికి బస్సు సౌకర్యం లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి మాచన్‌పల్లి మీదుగా చేవెళ్లకు బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామ మాజీ సర్పంచ్ సత్తయ్య, గ్రామస్తులు గిరీశ్‌కుమార్‌గౌడ్, మహేందర్, హరికృష్ణ, కావలి నవీన్, స్వామి, శ్రీనివాస్ ఉన్నారు.

పెద్దఅంబర్‌పేట, జూన్ 24: భూదాన్ పేరుతో పట్టా భూములను ఆక్రమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని రేణుకా హోమ్స్ మేనేజింగ్ డైరెక్టర్లు రాంబాబు, లక్ష్మణ్‌జీ కోరారు. ఈ మేరకు సీఐ, అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్‌లకు ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. మండల పరిధి కుంట్లూరు గ్రామ రెవెన్యూ 278/2 సర్వే నంబర్‌లో రేణుకా హోమ్స్ పేరిట గతంలోనే వెంచర్ ఏర్పాటుచేసినట్టు తెలిపారు. కొందరు సభ్యులు ముఠాగా మారి, తమ రిజిస్టర్డ్ ప్లాట్లను భూదాన్ పట్టాల పేరుతో సామాన్యులకు విక్రయిస్తూ మోసం చేస్తున్నారని ఆరోపించారు. మంగళవారం తహసీల్దార్ రవీందర్ దత్తుతోపాటు పోలీసులు భూమిని పరిశీలించారని తెలిపారు. 20 రోజుల్లో హద్దులు నిర్ధారిస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

భూదాన్ పేరిట పట్టా భూమి ఆక్రమణ

తహసీల్దార్, పోలీసులకు ఫిర్యాదు

ప్లాట్లు కబ్జా అయ్యాయి..

కుంట్లూరు రెవెన్యూ 281/1 సర్వేనంబర్‌లోని భూదాన్ భూమిని ఇప్పించాలని లబ్ధిదారులు ఆందోళనకు దిగారు. గతంలోనే భూదాన్ బోర్డు 300 మందికి 100 గజాల చొప్పున కేటాయించిందని, డబ్బుల్లేక నిర్మాణాల్లో జాప్యం జరగడంతో కొంతమంది తమ ప్లాట్లను కబ్జాకు గురిచేస్తున్నారని జయప్రకాశ్ నారాయణ కాలనీకి చెందిన బాధితులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

ఆదిబట్ల, జూన్ 24: వాహనం ఢీకొని గుర్తు తెలియని ఓ మహిళ మృతి చెందిన ఘటన ఆదిబట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆదివారం రాత్రి జరిగింది. ఆదిబట్ల సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమీపం నుంచి బొంగుళూరు సర్వీస్ రోడ్డు సమీపంలో సర్వీస్ రోడ్డు వెంట నడుచుకుంటూ వెళుతున్న మహిళను గుర్తు తెలియన వాహనం ఢీకొట్టడంతో ఆమె తలకు తీవ్ర గాయం అయింది. వాహనదారులు వెంటనే 108కు సమాచారం అందించి ఉస్మానీయా దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆ మహిళ మృతిచెందిందని తెలిపారు. మృతురాలి వయస్సు 30 సంవత్సరాలు, పింక్‌కలర్ ప్యాంట్‌తో రెడ్‌కలర్ కుర్తా, కటింగ్‌తో కూడిన జుట్టు, రంగు బ్రౌన్, ఎత్తు 5.7 ఉంటుందని తెలిపారు. మృతదేహం ఆచూకీ కోసం 8712662364 లో సంప్రదించాలని కోరారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

సీసీరోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

సీసీరోడ్డుకు సంబంధించిన ప్రొసీడింగ్‌ను అందజేస్తున్న జడ్పీటీసీ

మంచాల, జూన్ 24: గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్లు మంచాల జడ్పీటీసీ మర్రి నిత్య తెలిపారు. మంచాల మండలం బోడకొండ గ్రామంలో సీసీరోడ్డు నిర్మాణం కోసం రూ. 5లక్షలు మంజూరు చేస్తూ పనికి సంబంధించిన ప్రొసీడింగ్‌ను సోమవారం గ్రామస్తులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిచ్చు నాయక్, లచ్చిరాంనాయక్, చిన్నా పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృపేశ్

ఇబ్రహీంపట్నంరూరల్, జూన్ 24 : గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షుడు కృపేశ్ అన్నారు. మండల పరిధిలోని పోచారం గ్రామంలో సోమవారం ఆయన అధికారులతో పంచాయతీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామాలకు సక్రమంగా తాగునీరు అందకపోవటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున ప్రజలకు సరిపడా నీటిని అందించాలని తెలిపారు. లేదంటే అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి పంచాయతీరాజ్ ఏఈ ఇంద్రసేనారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

కుమ్మర సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా రాములు

మంచాల, జూన్ 24 : కుమ్మర సంఘం రంగారెడ్డిజిల్లా ఉపాధ్యక్షుడిగా మంచాల మండల కేంద్రానికి చెందిన ఏరుకొండ రాములును సోమవారం ఆ సంఘం రాష్ట్ర కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. నగరంలోని గాయత్రీనగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ కుమ్మరుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో కుమ్మర సంఘం నాయకులు దయానంద్, వీరన్న, శంకర్, గణేశ్, పాడు, కృష్ణ, నాగరాజు, శ్రవణ్‌కుమార్, భాష, సత్యనారాయణ, శివ, కృష్ణ మహేశ్, బాలరాజు, నర్సింహ, నాగారజు ఉన్నారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

షాద్‌నగర్, జూన్ 24: రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన సోమవారం షాద్‌నగర్ పట్టణంలో జరిగింది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం 35సంవత్సరాల వయస్సు కలిగిన గుర్తు తెలియన వ్యక్తి గుంటూరు-కాచిగూడ రైలు కిందపడి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని గుర్తించిన స్థానికులు షాద